News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :232 | ఖమ్మం | శనివారం, సెప్టెంబర్ 26, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి




- కేరళంలో వీచే రాజకీయ మార్పు గాలులు దిల్లీలో సునామీలా మారతాయి
- కేసీ వేణుగోపాల్ నుంచి ఆర్యదాన్ మొహమ్మద్ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కేరళం లౌకిక విలువలకు కట్టుబడి ఉన్న గడ్డ
- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి
- రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు అంతా కలిగి రావాలి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం–2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు వివరాలు 2లో..

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి



- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది

## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు



- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## కళాశాలల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు


- విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా? లేదా?
- అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్? అధికారులు తనిఖీలు
- ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.

## పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు



- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్న షా

## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి



- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం



- రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది.
- మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు
- యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది
- ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు.

హైదరాబాద్

రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి వివరాలు 2లో..

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి



- గోదావరిలో వరద పోతుంటే.. బురద రాజకీయాలేనా
- ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు
- నీళ్లు లేక సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నడవని పరిస్థితి
- ఎండిన రిజర్వాయర్లకు కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యమే కారణం
- ఇప్పటికైనా కళ్లు తెరవండి.. మోటార్లు నడిపి గోదావరి నీటిని రిజర్వాయర్లకు మళ్లించండి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

-మొదటిపేజీ తరువాయి

దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు.మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత.రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి



గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు.

?ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుంది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది.

?ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుంది. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుంది.

?మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

?మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. అయితే రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి కోసం రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంటే, మీరు మాత్రం నదుల్లో వస్తున్న నీళ్లను లిఫ్ట్ చేయకుండా కిందకు వదిలిపెడుతున్నారు.

?ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకొని అన్ని మోటార్లను నడిపి నీళ్ళు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా మీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మీరు చేస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతున్నది. జలకళతో కనిపించాల్సిన రిజర్వాయర్లు ఎండిపోయి కనిపిస్తున్నాయంటే దానికి కారణం నీటి నిర్వహణలో మీ ప్రభుత్వ వైఫల్యం.

?ఇప్పటికైనా కళ్లు తెరవండి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదు మంత్రిగారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయాలను పక్కన పెట్టి రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాలని, ప్రకృతిపై నెపం నెట్టి రైతులకు సాగు నీళ్లు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం

# 22 ఏపై బ్యాక్ స్టెప్...

హైదరాబాద్ : తెలంగాణలో 22ం నిషేధిత భూముల వ్యవహారం ఇప్పుడు కేవలం రెవెన్యూ సమస్యగా కాకుండా.. రాజకీయంగా కూడా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత భూములు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆవేదనకు తోడు.. బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రతిపక్షాల ఆందోళనలు, అసెంబ్లీలో రగడ, ప్రభుత్వంపై వచ్చిన ప్రశ్నలు ఈ వ్యవహారాన్ని మరింత వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చకు దారితీస్తోంది. ఇంతకాలం కఠినంగా ఉన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఎందుకు సడలింపులు ప్రకటించింది? ప్రజా, రాజకీయ ఒత్తిడి పెరగడంతోనే వెనక్కి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.22ం జాబితాలో ఉన్న భూముల విషయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదురయ్యాయి.ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 22ం సమస్యకు పరిష్కారం చూపేందుకు 12 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. అనుమతులు ఉన్న లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంటే.. ఇంతకాలం 22ం జాబితాలో ఉందనే కారణంతో నిలిచిపోయిన ప్రతి ఆస్తిని ఒకే గాటన చూడకుండా, అనుమతులు ఉన్న లేఅవుట్లను ప్రత్యేకంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసినట్టయింది.ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మీద రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రయోగించింది. 22ం జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు జ్యుడీషియల్ విచారణ, వైట్‌పేపర్, నిషేధిత భూముల పూర్తి వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 22ం బాధితులతో కేటీఆర్ సమావేశమై ప్రభుత్వం భూ నిషేధిత జాబితాను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఇవి బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై ప్రభుత్వం భిన్నమైన వివరణ ఇచ్చిందని గమనించాలి.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ం అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా తీసుకున్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు.ఇది కేవలం అసెంబ్లీ గోడల మధ్యే ఆగలేదు. 22ం జాబితాలో తమ భూములు చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్య కూడా బలంగా ముందుకొచ్చింది. ఒకవైపు ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు భూముల యజమానుల ఆందోళనలు.. ఇంకోవైపు అసెంబ్లీలో వరుసగా చర్చలు జరగడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిన వాతావరణం కనిపించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నిరసనలకు సంబంధించిన పరిణామాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ పార్టీ మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రతరం చేశాయి.ప్రభుత్వం మాత్రం దీనిని వెనక్కి తగ్గడంగా కాకుండా.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రక్రియగా వివరిస్తోంది. 22ం వ్యవహారం అనేక రకాల భూములు, పాత రికార్డులు, కోర్టు వివాదాలు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, లేఅవుట్లు వంటి అంశాలతో ముడిపడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రైవేట్ భూముల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసెంబ్లీలో వివరించారు.కానీ రాజకీయంగా చూస్తే మాత్రం మరో కథ వినిపిస్తోంది. బాధితుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి.. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షాల ఆందోళనలు.. అసెంబ్లీలో నిరంతర ప్రశ్నలు.. 22ం అంశంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని వేగవంతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఒక సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానం ప్రకటించిందా? లేక సమస్య తీవ్రత రాజకీయంగా పెరగడంతో నష్టనివారణ చర్యలకు దిగిందా? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 22ం జాబితాలోని మొత్తం భూములన్నీ ప్రైవేట్ భూములు కావు. అటవీ, ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, వివాదాస్పద భూములు కూడా అందులో ఉన్నాయి. ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నది ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం చెబుతోంది.అందుకే 22ం జాబితాలో ఉన్న ప్రతి భూమికి రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చేసిందని భావించడం కంటే.. చట్టబద్ధమైన ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లు, వాస్తవంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న భూములు, వివాదాస్పద భూములను వేరు చేసి పరిష్కరించే ప్రక్రియ మొదలైందని చూడటం కీలకం.బాధితులు తమ భూములపై హక్కు, రిజిస్ట్రేషన్ కోరుతున్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రికార్డులు, గత ప్రభుత్వాల నిర్ణయాలు, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ పరిష్కార చర్యలను ప్రకటిస్తోంది.అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. 22ం సమస్యను ఇకపై పక్కన పెట్టే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. సమస్యపై రాజకీయ వేడి పెరగడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా దీనిని ప్రభుత్వ అజెండాలో ముందుకు తెచ్చింది. ఊఓఆం, ఉఊఓఅ, ఆఅఖ వంటి సంస్థల ఆమోదం ఉన్న లేఅవుట్ల పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రకటించిన చర్యలు అందులో భాగంగానే చూడవచ్చు.అందుకే ఇప్పుడు తెలంగాణలో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే "22ంపై మొదట ఇంత కఠినంగా వ్యవహరించి.. చివరికి సడలింపులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రజా ఆగ్రహం, ప్రతిపక్షాల పోరాటం, బాధితుల ఒత్తిడే ప్రభుత్వాన్ని ఈ నిర్ణయం వైపు నెట్టాయా?"దీనికి సమాధానం మాత్రం రాబోయే రోజుల్లో కొత్త మార్గదర్శకాలు, వాస్తవంగా ఎన్ని రిజిస్ట్రేషన్లు క్లియర్ అవుతున్నాయి, ఎంతమంది బాధితులకు ఉపశమనం లభిస్తోంది అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.




## రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి

-మొదటిపేజీ తరువాయి

బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. కేరళంలో వీచే రాజకీయ మార్పు గాలులు ఢిల్లీలో సునామీలా మారతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సాధారణంగా రుతుపవనాలు కేరళలో ప్రారంభమై అనంతరం కర్ణాటక, తెలంగాణ, యూపీ, బెంగాల్‌కు విస్తరిస్తాయని, రాజకీయాల్లోనూ అదే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరినప్పుడల్లా, అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చరిత్ర చెబుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. కేరళంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశిష్ట ప్రజాసేవకు అందించే బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి అందుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. దేశంలో మతతత్వ శక్తులను అడ్డుకోవడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు ఇచ్చే నివాళి అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. కేరళం లౌకిక విలువలకు కట్టుబడి ఉన్న గడ్డ అని రేవంత్‌రెడ్డి కితాబిచ్చారు. భారత్? జోడో యాత్ర సమయంలో కేరళంలో పర్యటించానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కేరళంలో పర్యటించి, నాయకత్వ మార్పునకు పిలుపునిచ్చినట్లు గుర్తుచేశారు. ప్రధాని మోదీ ఓటు చోరీ, నిధుల చోరీ, పార్టీ చోరీ సహా దేశ యువత భవిష్యత్‌ను కూడా చోరీ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలని రేవంత్‌రెడ్డి కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు అంతా కలిగి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేరళం కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్యదాన్ మొహమ్మద్ 8 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు మంత్రిగా రాజకీయాల్లో పనిచేశారు. రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా ఆర్యదాన్ మొహమ్మద్ కేరళం ప్రజల మనసుల్లో నిలిచిపోయారని మొహమ్మద్ ఫౌండేషన్ పేర్కొంది.

## కళాశాలల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

జేఎన్‌టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్‌టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు. ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్ ప్రొపెసర్లు ఉన్నారా? లేదా? అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్ జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు.

### ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా? లేదా?

ఫీజు రీయింబర్స్?మెంట్?కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్? అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్? కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్? పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి.

### కళాశాలల నిర్మాణాలపై ఆరా

అనుబంధ గుర్తింపు ఏఐసీటీఈ అనుమతులు పొందిన ఇంజినీరింగ్? కళాశాలల్లో ప్రమాణాలకు అనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను, ప్రయోగశాలల్లో ల్యాబ్? ఎక్విప్?మెంట్లను విజిలెన్స్? అధికారులు పరిశీలిస్తున్నారు. తరగతి గదుల చుట్టుకొలతలు, విస్తీర్ణం సక్రమంగా ఉందా లేదా అని తెలుసుకునేందుకు టేప్‌లతో లెక్కలు తీసుకుంటున్నారు. గ్రంథాలయంలో పుస్తకాలు, కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్లు, క్రీడా మైదానం, పరికరాల వివరాలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్ కళాశాల్లో సివిల్ ఇంజినీరింగ్? తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఒక విడత తనిఖీలు పూర్తియ్యాక ప్రభుత్వానికి నివేదికలు అందించనున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పలు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్? యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్?షిప్?లకు సంబంధించిన డేటా తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

### భారీ భద్రతా వలయంలో హైదరాబాద్

గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

## మండల ప్రజలు రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- రైతులందరికీ అలర్ట్.. సెప్టెంబర్ 30 లోపు ఫార్మర్ ఐడి తప్పనిసరి లేకపోతే పథకాలు కట్
- ఏఈఓ మాధవి



**సెప్టెంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు,తెలంగాణలోని రైతులకు ప్రభుత్వం ముఖ్య గమనిక జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన భూమి పట్టాదారు రైతు రిజిస్ట్రేషన్ (అగ్రిస్టాక్ ఫార్మర్ ఐడి) కార్యక్రమాన్ని ప్రతి రైతు తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించింది సెప్టెంబర్ 22 నుండి 30 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో వ్యవసాయ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ ఫోన్ తో హాజరై నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. నమోదు చేసుకున్న ప్రతి రైతుకు 12 అంకెల ప్రత్యేక ఫార్మర్ ఐడి ఇస్తారు. ఈ, ఐడి ఉంటేనే భవిష్యత్తులో పీఎం కిసాన్, రైతు భరోసా, పంట రుణాలు, ఎరువులు, సబ్సిడీలు, పంటల బీమా వంటి పథకాలు లభిస్తాయని అధికారులు స్పష్టం చేశారు, కావున చేగుంట మండల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని,కోరుతున్నాము30వ తేదీ లోపు ఫార్మర్ ఐడి తప్పనిసరి పీఎం కిసాన్, రైతు భరోసా, ఎరువులు, పంట రుణాలు కావాలంటే ఫార్మర్ ఐడి ఉండాల్సిందే, కావాల్సినవి ఆధార్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్. మీ ఏఈఓ దగ్గర రిజిస్ట్రేషన్ జరుగుతుంది దయచేసి అందరూ చేసుకోండి.

## బధిరుల మనోభావాలు, హక్కులకు భంగం కలిగించరాదు




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** వనపర్తి, సెప్టెంబర్ 25: బధిరుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం, వారి లోపాన్ని ఉద్దేశించి దూషించడం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప కాసరగడ్డ తెలిపారు.
అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాఖ బృందంతో కలిసి నాగవరం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప కాసరగడ్డ మాట్లాడుతూ బధిరులను అవమానించేలా లేదా మనస్తాపానికి గురిచేసేలా మాట్లాడే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. బధిరులకు చట్టం కల్పించిన హక్కులు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
వైద్య శిబిరంలో ఈఎన్‌టీ నిపుణుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించారు. జ్ఞానేంద్రియాలను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ మారుతి నందన్ వివరించారు.
కార్యక్రమంలో శ్రీనివాస్, మధుమోహన్, వైద్యురాలు విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్‌లో వరి రైతు పొలంబడి నిర్వహణ,





**సెప్టెంబర్ 25, సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఈరోజు వరి పంటపై రైతు పొలంబడి (ఎఫ్ ఎఫ్ఎస్) కార్యక్రమాన్ని హైదరాబాద్ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం (సీఐపిఎం సి), వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ హొన్నప్పగౌడ రైతులకు వరి పంటలో కీటకాలు మరియు సహజ శత్రువుల (డిఫెండర్స్) గుర్తింపు, వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ విశ్లేషణ (ఏఈఎస్ఏ), ఎన్ పీఎస్ఎస్ మొబైల్ యాప్ వినియోగం, కీటకాలు మరియు తెగుళ్ల గుర్తింపు, వాటి సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.రైతులు తమ వరి పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, కీటకాలు మరియు తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించాలని, (ఎన్ పిఎస్ఎస్) మొబైల్ యాప్ ద్వారా కీటకాల గుర్తింపు మరియు వ్యవసాయ సలహాలను పొందాలని సూచించారు. పర్యావరణహిత సమగ్ర సస్యరక్షణ (ఐపిఎం) పద్ధతులను పాటించడం ద్వారా స్థిరమైన వరి ఉత్పత్తిని సాధించవచ్చని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ శ్రీధర్, ఉపసర్పంచ్ శ్రీ స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) శ్రీమతి మాధవి మరియు పొలంబడి రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ముప్పారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం . విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు.



**సీకే న్యూస్ సెప్టెంబర్ 25 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు ఆరోగ్యం, మందుల వినియోగం, జనరిక్ ఔషధాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన తరగతి నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు కె. బి. ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వైద్యులు వ్యాధులను గుర్తించి చికిత్స అందిస్తే, రోగులకు సరైన మందులు అందించడం, వాటిని ఎలా వాడాలో వివరించడం, మందుల భద్రతపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను ఫార్మసిస్టులు నిర్వహిస్తారని తెలిపారు. మందుల సరఫరాతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలోనూ వారు భాగస్వాములవుతున్నారని వివరించారు.

**జనరిక్ మందులతో వైద్య ఖర్చులు తగ్గించుకోవచ్చు**

మందుల ధరలు సామాన్య ప్రజలకు భారంగా మారుతున్న నేపథ్యంలో జనరిక్ మందుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఒక ఔషధంలోని క్రియాశీల పదార్థం, దాని మోతాదు, ఔషధ రూపం, నాణ్యత ప్రమాణాలు తగిన విధంగా సమానంగా ఉన్నప్పుడు, జనరిక్ మందులు బ్రాండెడ్ మందులకు తక్కువ ఖర్చుతో ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయని చెప్పారు. తక్కువ ధరలో లభించే మందులు నాణ్యత లేనివని భావించడం సరైనది కాదని, మందుల నాణ్యతను శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగా పరిశీలించాలని సూచించారు. ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన ద్వారా నాణ్యమైన జనరిక్ మందులను తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. జనరిక్ మందుల వినియోగం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు మందుల ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపారు.

**మందుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

మందుల వినియోగంపై అవగాహన కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ అవసరమని ధర్మ ప్రకాష్ పేర్కొన్నారు. వైద్యుల సలహా లేకుండా మందులు వాడటం, ఇతరులకు సూచించిన మందులను తీసుకోవడం, యాంటీబయాటిక్స్‌ను మధ్యలోనే ఆపేయడం వంటి అలవాట్లు ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. మందులు కొనుగోలు చేసేటప్పుడు వాటి పేరు, మోతాదు, గడువు తేదీ, నిల్వ విధానం పరిశీలించాలని సూచించారు. మందులపై సందేహాలు ఉంటే ఫార్మసిస్టును సంప్రదించి సరైన వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. ఒకే సమయంలో వాడే వివిధ మందుల మధ్య ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం ఉన్నందున, తాము వాడుతున్న మందుల వివరాలను వైద్యులకు, ఫార్మసిస్టులకు తెలియజేయాలని చెప్పారు.

**ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల విస్తృత పాత్ర**

ఫార్మసిస్టులు కేవలం మందులు విక్రయించే వ్యక్తులు మాత్రమే కాదని, వారు ఔషధాలపై శాస్త్రీయ పరిజ్ఞానం కలిగిన ఆరోగ్య నిపుణులని వివరించారు. మందులను సరైన మోతాదులో, సరైన సమయానికి ఎలా తీసుకోవాలో రోగులకు తెలియజేయడం, మందుల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, మందులను సురక్షితంగా నిల్వ చేయడం వంటి అంశాల్లో వారు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. అలాగే టీకాలపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, అంటువ్యాధుల నివారణ, మధుమేహం మరియు రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య సమాచారాన్ని అందించడంలోనూ ఫార్మసిస్టులు సహకరించగలరని చెప్పారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం 2026 సందర్భంగా అంతర్జాతీయ ఔషధ సమాఖ్య ప్రకటించిన "ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఫార్మసిస్టులకు సాధికారత" అనే నినాదం వారి సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తోందని పేర్కొన్నారు.
విద్యార్థులు చిన్న వయస్సు నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన తప్పుడు ప్రచారాలను నమ్మకుండా శాస్త్రీయ ఆధారాలను పరిశీలించాలని సూచించారు. మందుల విషయంలో స్వీయ నిర్ణయాలు తీసుకోకుండా వైద్యులు, ఫార్మసిస్టుల సలహాలను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఔషధాల సరైన వినియోగం, జనరిక్ మందుల ప్రయోజనాలు, ప్రజారోగ్యంలో ఫార్మసిస్టుల సేవలపై అవగాహన కల్పించారు.

## రిమ్స్ ఘటనలో బాధిత చిన్నారులందరికీ మెరుగైన వైద్యం

- ఐదుగురు మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- 12 మంది చిన్నారులు డిశ్చార్జ్.. ఎనిమిది మంది హైదరాబాద్‌లో, ఇద్దరు రిమ్స్‌లో చికిత్స
- నవజాత శిశువుల సంరక్షణకు 34 పడకల ఎంఎన్ఐసీయూ ఏర్పాటు
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటాయి:
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**సికె. న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్:**రిమ్స్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ)లో చోటుచేసుకున్న ఘటనలో బాధితులైన చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని, అవసరమైన వైద్య సేవలు, సహాయక చర్యలు అందేలా చర్యలు చేపడుతున్నామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.
రిమ్స్ ఎస్ఎన్‌సీయూలో జరిగిన ఘటనలో దురదృష్టవశాత్తు ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు కలెక్టర్ తెలిపారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు.
చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన 12 మంది చిన్నారులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన ఫాలో-అప్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల్లో ఏడుగురు మహారాష్ట్రకు చెందినవారని కలెక్టర్ పేర్కొన్నారు. వారి వివరాలను నాందేడ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులకు అందించి, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. మిగిలిన ఐదుగురు చిన్నారులు ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారని, వారికి స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వైద్య సలహాలు, సేవలు అందిస్తున్నామని వివరించారు.
ప్రస్తుతం ఎనిమిది మంది చిన్నారులు హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స అందుతున్నట్లు పేర్కొన్నారు. మరో ఇద్దరు చిన్నారులు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్య బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.
రిమ్స్ ఆసుపత్రిలో నవజాత శిశువులకు అందించే వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా 34 పడకల సామర్థ్యంతో ఎంఎన్ఐసీయూ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నవజాత శిశువులకు అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణను అందించేందుకు ఈ విభాగాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.
ఎంఎన్ఐసీయూ విభాగంలో ఆక్సిజన్ సదుపాయంతో 11 పడకలు, ఆక్సిజన్ సదుపాయం లేని ఏడు పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా స్టెప్-డౌన్ యూనిట్‌లో ఆక్సిజన్ సదుపాయంతో 12 పడకలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం రిమ్స్‌లో మొత్తం 30 పడకలతో నవజాత శిశు సంరక్షణ సేవలు అందుతున్నాయని, త్వరలో అదనంగా మరో నాలుగు పడకలను అందుబాటులోకి తీసుకువచ్చి మొత్తం సామర్థ్యాన్ని 34 పడకలకు పెంచుతామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.
బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నవజాత శిశువులకు మెరుగైన ఉచిత వైద్య సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, నవజాత శిశువుల సంరక్షణ సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## శిథిలావస్థలో ఎజెబెూూ పాఠశాల భవనం: నూతన భవనాలు నిర్మించాలని పీచర గ్రామ సర్పంచ్ డిమాండ్



**సికె.న్యూస్. నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని పీచర గ్రామంలో గల (గిరిజన సంక్షేమ ప్రాథమిక) పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.
దాదాపు 45 నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం కాలం చెల్లిపోవడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనల మధ్య చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఈ భవనానికి మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, మళ్లీ గోడలకు పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో తరగతి గదుల్లో కూర్చోవడానికి కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకరంగా మారిన పాత భవనం స్థానంలో నూతన టిడబ్ల్యూ పిఎస్ పాఠశాల భవనంతో పాటు అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని కూడా మంజూరు చేసి, నిర్మాణాలు చేపటాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్మార్ట్ న్యూ రేషన్ కార్డుల' పంపిణీ చేగుంటలో,అందజేసిన, సర్పంచ్ పాలకవర్గం,



**సెప్టెంబర్ 25( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణ ప్రాంతంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారులకు నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ వార్డ్ సభ్యులతో కలిసి కార్డులను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీ నిత్యావసర సరుకులు పారదర్శకంగా అందాలనే లక్ష్యంతోనే స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, వార్డు సభ్యులు శ్రీ రమణి శ్రీనివాస్, నాగరాణి లింగం, ఆకుల సుఖేందర్, హరీఫ్, వంశీ, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



సికె. న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాదు:రిమ్స్ లో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు, నూతన ప్రతిపాదనలు, మౌలిక వసతుల కల్పనపై ఆయన శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలో చేపట్టాల్సిన అత్యవసర రిపేర్లు, తలుపులు, కిటికీలు, టాయిలెట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు, జనరేటర్లు, లిఫ్ట్, రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులన్నీ ఎలాంటి జాప్యం లేకుండా అత్యవసర ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన రూ.11.10 కోట్ల అత్యవసర నిధులతో విద్యుద్దీకరణ, రోడ్లు, భవన సముదాయాలు, మౌలిక వసతులు, శానిటేషన్ పనులకు సంబంధించిన మరమ్మతు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, చేపట్టిన ప్రతి పనులోనూ ఖచ్చితంగా వారంటీ, ఏఎంసీ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను కేవలం 15 రోజుల్లో పూర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, టెండర్ల విషయంలో జాప్యం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. అవుట్‌పేషెంట్, ప్రెగ్నెంట్ బ్లాక్ మధ్య రోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పనుల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పక్షపాత ధోరణులు ఉండకూడదని, ప్రతి పనిలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను హెచ్చరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూపీఐ ఛార్జీల నిర్ణయాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.

- ప్రజలు, చిరు వ్యాపారులపై అదనపు భారం మోపడం మోడీ ప్రభుత్వం మానుకోవాలి.
- బెజవాడ రవి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు




మధిర సెప్టెంబర్ 25(సికె న్యూస్)ప్రతినిధి.నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో డిజిటల్ చెల్లింపులపై అదనపు భారం మోపే విధానాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి డిమాండ్ చేశారు.దేశంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు వ్యాపారి లావాదేవీలపై యండిఆర్ విధించే విధానాన్ని తీసుకురావడం చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులపై అదనపు ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానంలో ?2,000 పైబడిన నిర్దిష్ట వ్యాపారి లావాదేవీలకు ఎండిఆర్ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలు, పన్నులు, వ్యాపార నిర్వహణ ఖర్చులతో సతమతమవుతున్న చిన్న వ్యాపారులపై మరో రకమైన చెల్లింపు భారం మోపడం సమంజసం కాదన్నారు. ఈ ఖర్చు చివరకు వస్తువుల ధరల పెరుగుదల రూపంలో వినియోగదారులపై పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.డిజిటల్ ఇండియా పేరుతో ప్రజలను, చిన్న వ్యాపారులను భారాల బాట పట్టించవద్దని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూపీఐ వంటి ప్రజలకు ఉపయోగపడే డిజిటల్ చెల్లింపు వ్యవస్థను పూర్తిగా ఉచితంగా కొనసాగించడంతో పాటు, చిన్న వ్యాపారులపై ఎలాంటి ఎండిఆర్ భారం లేకుండా స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం

**ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపు**



సికె. న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:ఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి, ఎదులాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన సార్వజనిక శోభాయాత్ర శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది.పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, భక్తిభావం, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయమన్నారు. జిల్లాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలను నిమజ్జన కార్యక్రమంతో అదే భక్తిభావంతో పూర్తి చేసుకోవాలని కోరారు. శోభాయాత్రలో సంప్రదాయ వాయిద్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు జిల్లా యంత్రాంగం, పోలీసులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సూచించిన రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ ద్వారా గత ఏడాది కంటే అధికంగా రూ.37 లక్షలు, సీసీ కెమెరాల నిర్వహణకు రూ.25 లక్షలు, రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను డీజేలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, ఇందూర్ విభాగ్ సహ విభాగ్ ప్రచారక్ మీసరి ప్రకాష్ ప్రధాన వక్తగా హాజరై దిశానిర్దేశం చేశారు.అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు లచ్చన్న, ప్రవీణ్, పట్టణ ప్రముఖులు, భక్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభించిన సంవత్సరంలోనే మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లీకేజీ లు..... CPM

- సరైన సిబ్బంది లేక ప్రజల అనేక ఇబ్బందులు......
- చెరువులను తలపిస్తున్న 100 పడకల ఆసుపత్రి ప్రాంగణం...
- కోట్ల రూపాయలతో నేర్పించిన 100 పడకల ఆసుపత్రి ప్రజలకు అంతంత మాత్రమే ఉపయోగం..






మధిరసెప్టెంబర్ 25(సిక్ న్యూస్)ప్రతినిధి.మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించిన సంవత్సరంలోపే ఒక్కరోజు కురిసిన వర్షానికి లీకేజీలతో, ప్రమాదకరంగా మారిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నీ సిపిఎం బృందం బిల్డింగ్ యొక్క పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో రోగులకు ఉపయోగకరంగా ఉండేటట్లుగా 34 కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉండటమే కాకుండా కోట్ల రూపాయలతో కట్టిన బిల్డింగు ఒక్కరోజు వర్షానికి లీకులు తోపాటు ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 కోట్ల రూపాయలతో బిల్డింగ్ నిర్మాణాన్ని మరియు 4 కోట్ల రూపాయలతో మెటీరియాలని సమకూర్చి మధిర ప్రాంతానికి మరియు ఆంధ్ర సరిహద్దు లోని చుట్టుపక్కల గ్రామాలకు రోగుల వైద్య నిమిత్తం విశాలంగా ఏర్పాటుచేసిన వైద్యశాలలో రోగులు మాత్రం అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో 54 మంది డాక్టర్స్ ఉండవలసిన ఉండగా కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని ఏ ఒక్క డిపార్ట్మెంట్ కి సంబంధించి కూడా సరిపోను సిబ్బంది లేరని ముఖ్యంగా స్టాఫ్ నర్స్ కొడతా విపరీతంగా ఉందని, ఆపరేషన్ థియేటర్లో 3 ఉండగా ఒకటి మాత్రమే ఉపయోగం లో ఉందని దానిలో కూడా గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడానికి 3 గైనకాలజిస్టు ఉండవలసి ఉండగా ఒక్క గైనకాలజిస్ట్ కూడా లేరని దీని ద్వారా స్త్రీలు ఆపరేషన్ కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చిన్నచిన్న ట్రీట్మెంట్ లు కూడా ఇక్కడ ఉన్న డాక్టర్స్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అదేవిధంగా ఇక్కడ వైద్యులు సకాలంలో హాస్పిటల్ కి రాకపోవడం మరియు వీరికి ప్రైవేటు హాస్పిటల్స్ ఉండటంవల్ల ఇక్కడ వైద్యం సరిగా నిర్వహించడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు సరైన వైద్యం అందించక పోవటమే కాకుండా కోట్ల రూపాయల దుర్వినియోగం అయ్యాయని ఆసుపత్రి నిర్మించిన కాంట్రాక్టర్లు నాశరంగ నిర్మించారని దీనిపై అధికారుల పర్యవేక్షణ లేదని అందుకనే నిర్మించిన కొద్ది కాలానికే లీకలతో బిల్డింగ్ కురుస్తుందని, అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి చిట్టప్రక్కల మురికినీరుతో చెరువులు తరిపించిన విధంగా ఉన్నాయని, శుభ్రంగా ఉండవలసిన ప్రభుత్వ ఆసుపత్రి అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. ఈ 100 పడకల ఆస్పత్రిలో నాలుగు కోట్ల రూపాయల మెటీరియల్స్ రావల్సి ఉండగా ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 300 నుండి 500 వరకు పేషెంట్లు వస్తున్నారని, పేషెంట్లకు అనుగుణంగా వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాల నెరవేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ మండల కార్యదర్శి పడకంటి మురళి, మందా సైదులు,డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, కిషోర్,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

- సామజిక తనిఖీ 5వ విడత సోషల్ ఆడిట్
- వనపర్తి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి రామేశ్వర్ రెడ్డి
- వనపర్తి జిల్లా అడిషనల్ ఏపీడి సయ్యద్ సుల్తాన్







సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, ఖర్చులు, కూలీలకు అందిన వేతనాలు తదితర అంశాలను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమం చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) రామేశ్వర్ రెడ్డి, అడిషనల్ ఏపీడీ సయ్యద్ సుల్తాన్ పాల్గొని సామాజిక తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకత, జవాబు దారీతనం కోసం సామాజిక తనిఖీలు ఎంతో కీలకం. నిధుల వినియోగం, పనుల అమలు వివరాలను ప్రజల ముందుంచడమే సోషల్ ఆడిట్ ప్రధాన ఉద్దేశ్యం."జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
-- పనుల వివరాలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పలు పనులు చేపడతారు.

ఉపాధి హామీ పథకంలో ప్రధానంగా చేపట్టే పనులు:

చెరువులు, కుంటలు, కాలువల పూడికతీత పనులు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామీణ రహదారులు, మట్టి రోడ్ల అభివృద్ధి మొక్కల పెంపకం, హరితహారం పనులు భూసార అభివృద్ధి, వ్యవసాయ భూముల్లో అభివృద్ధి పనులు చెక్ డ్యామ్‌లు, నీటి నిల్వల అభివృద్ధి, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులు ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు గ్రామాలలో చేపట్టారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం వివిధ గ్రామాలలో క్లుప్తంగా పరిశీలన చేసి గ్రామాలలో గ్రామసభల్లో చదివి వినిపించారు. అనంతరం ఈ రిపోర్టును మండల సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారుల ముందు చదివి వినిపించారు. అధికారులు గ్రామాలలో జరిగిన చిన్న చిన్న అవకతవకలు, పొరపాటులపై తగు జాగ్రత్తలతో పనులు చేపట్టాలని ఎలాంటి అవినీతికి అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి సిబ్బందికి ఇలాంటి తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం సజావుగా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ ధనుంజయ్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ, కంప్యూటర్ ఆపరేటర్లు, సామాజిక తనిఖీ ఎస్టియం అంజా గౌడ్, ఎస్ఆర్పి బాలు నాయక్, డిఆర్పీలు, మరియు మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## మధిరకు న్యాయ, విద్యా రంగాల్లో మహర్దశ.. భట్టి విక్రమార్క గారికి పారుపల్లి విజయకుమార్ కృతజ్ఞతలు



మధిర సెప్టెంబర్ 25(సికె న్యూస్)ప్రతినిధి. మధిరలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయడంతో పాటు సిరిపురం హైస్కూల్‌ను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అభివృద్ధి చేయడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.అదనపు కోర్టు ఏర్పాటుతో మధిర ప్రాంతంలో కేసుల సత్వర పరిష్కారానికి అవకాశం కలుగుతుందని, న్యాయం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ఇది న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అదేవిధంగా సిరిపురం హైస్కూల్‌ను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడం వల్ల గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బస్ సౌకర్యం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్‌తో పాటు డైనింగ్ హాల్, క్రీడా ప్రాంగణాలు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.మధిర నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని న్యాయ, విద్యా రంగాల్లో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మధిర మండల, పట్టణ ప్రజల తరఫున కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పారుపల్లి విజయకుమార్ పేర్కొన్నారు.

# మధిరకు మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు



**మధిర సెప్టెంబర్ 25(సికె న్యూస్)ప్రతినిధి.** మధిరకు ప్రభుత్వం మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 200 సివిల్ అండ్ క్రిమినల్, అదనపు కోర్టులు మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఖమ్మం కు ఆరు, మధిరకు ఒకటి, సత్తుపల్లి కి ఒకటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మధిరకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయడం పట్ల కోర్టు మధిర బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చావలి రామరాజు, న్యాయవాది గంధం శ్రీనివాసరావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కుకు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

### మధిరలో ఐదుకు చేరిన కోర్టుల సంఖ్య

ప్రభుత్వం మధిరకు మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మంజూరు చేయటంతో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సంఖ్య మూడుకు, మొత్తం కోర్టుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, ఇప్పటికే ఉండగా కొత్తగా మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయింది. ఇవి కాకుండా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ (సబ్ కోర్ట్) ఇప్పటికే ఉన్నాయి. వీటితో కలిపి మదిరలో కోర్టుల సంఖ్య ఐదుకు చేరినట్లు అయింది.
కర్నాటి రామారావు
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

## అంగన్వాడీలో ఆటపాటలతో పాటు బి ఫ్రీ స్కూల్ విద్య

పోటు వసంతలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీ స్కూల్ విద్యను కూడా నేర్పుతున్నామని, అర్హులైన లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ పి. వసంతలక్ష్మి లబ్ధిదారులను కోరారు.పోషణ మాసంలో భాగంగా గరిడేపల్లి మండలంలోని గానుగబండ, కొండయిగూడెం,అంగన్వాడి కేంద్రంల లో పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆటలు ఆడుకోవటానికి, స్థానికంగా దొరికే బొమ్మలతో పాటు,స్వదేశీ బొమ్మల తయారీ ఎలా చేయాలో చేసి చూపించారు.మరియు పోషకాహారం లభించటానికి సంబందించి సలహాలు సూచనలు చేశారు. స్థానికంగా మనం స్వంతంగా చేసుకొనే స్వయంపాక వంటల వలన పౌష్టికాహారం లభిస్తుందని, పల్లి పట్టి,నువ్వుల ఉండలు,మునగాకు పకోడీ, పాలకూర పకోడీ,తదితర వంటకాలను తక్కువ ఖర్చుతో చేసుకొని ఎక్కువ పోషకాహారం పొందవచ్చునని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ,అమరారపు సత్యవతి, జంగం అనిత, ఆయా గోవిందమ్మ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర నూతన బస్టాండ్ పనులను పరిశీలించిన టి జి ఎస్ ఆర్ టి సి కరీంనగర్ జోన్ ఈడీ పి. సోలోమన్



**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.** మధిరలో నిర్మాణంలో ఉన్న నూతన బస్టాండ్ పనులను ౧+ూ=ుజ కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ శుక్రవారం పరిశీలించారు. ఆయనతో పాటు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ.సరిరామ్ , డిప్యూటీ ఆర్ ఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి నూతన బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మధిర ఆర్టీసీ డిపోను సందర్శించిన జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ డిపోలోని ఆదాయం--వ్యయాల వివరాలను పరిశీలించారు. డిపో పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆదాయం పెంపు, ఖర్చుల నియంత్రణ, సంస్థకు మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగిన ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.
డిపో నిర్వహణ, బస్సుల నిర్వహణ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, ఆదాయాన్ని పెంచే అవకాశాలపై కూడా అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ అధికారులు, సిబ్బంది జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారికి డిపో పరిస్థితులు, సమస్యలు, అవసరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ టి. దేవరాజు గారు డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పైప్‌లైన్ వివాదంపై సర్పంచ్ జగన్ వివరణ.. ఆరోపణలు అవాస్తవమని ఖండన..!

- అనుమతులు లేకుండా పనులా ఆపేసిన సర్పంచ్.. అసలు విషయం ఇదే!
- రోడ్లు దెబ్బతింటే గ్రామస్తులకు నేనేం సమాధానం చెప్పాలి
- సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం,పెంజర్ల గ్రామంలో మెగా గ్యాస్ పైప్‌లైన్ పనులపై వస్తున్న ఆరోపణలకు గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన మీడియాకు తెలిపారు.సర్పంచ్ జగన్ మాట్లాడుతూ,, గతంలో గ్రామంలో బీఎస్ఎన్ఎల్ లైన్ పనులు చేపట్టిన సమయంలో రోడ్లపై అక్కడక్కడ గుంతలు తవ్వి వదిలేయడంతో వర్షపు నీరు నిలిచి రోడ్లు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.అదేవిధంగా కొత్తూరు నుంచి సిద్దాపూర్ వరకు మెగా గ్యాస్ పైప్‌లైన్ కోసం జేసీబీలతో పనులు చేపడుతూ పెంజర్ల గ్రామ శివారుకు వచ్చిన సమయంలో గ్రామస్తులతో కలిసి తాను పనులను పరిశీలించానని చెప్పారు.సంబంధిత అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా,అప్పటికి అనుమతి పత్రాలు తమ వద్ద లేవని,రెండు రోజుల్లో తీసుకొస్తామని సిబ్బంది చెప్పి పనులు నిలిపివేసి వెళ్లారని తెలిపారు.మేనేజర్ వచ్చే వరకు అక్కడ ఉన్న కేబుల్ బండ్‌ను గ్రామపంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్ సహాయంతో పంచాయతీ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు.రెండు రోజుల అనంతరం గ్యాస్ పైప్‌లైన్ నిర్వాహకులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి సంబంధిత అనుమతి పత్రాలను చూపించారని, గ్రామపంచాయతీ కార్యదర్శి సమక్షంలో వాటిని పరిశీలించినట్లు తెలిపారు.
రోడ్లు దెబ్బతింటే గ్రామస్తులు సర్పంచ్‌నే ప్రశ్నిస్తారు" అని జగన్ పేర్కొన్నారు.పైప్‌లైన్ పనుల సందర్భంగా రోడ్లకు నష్టం జరిగితే వాటిని తిరిగి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత సంస్థదేనని స్పష్టం చేసినట్లు తెలిపారు.దీనిపై మెగా గ్యాస్ ప్రతినిధులు కూడా హామీ ఇచ్చారని చెప్పారు.కేంద్ర ప్రభుత్వ అనుమతులతో శంకర్‌పల్లి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మెగా గ్యాస్ పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని,ఈ విషయంపై ఎంపీడీవోను సంప్రదించినట్లు జగన్ తెలిపారు. కేంద్రస్థాయిలో అనుమతులు ఉన్నందున పనులను పూర్తిగా అడ్డుకునే అవకాశం లేదని ఎంపీడీవో చెప్పారని, అయితే గ్రామంలో ఎక్కడ రోడ్లు దెబ్బతిన్నా వాటిని పునరుద్ధరించేలా సంస్థతో మాట్లాడాలని సూచించినట్లు వివరించారు.

### ఉపసర్పంచ్‌పై సర్పంచ్ ఆరోపణలు

గ్రామ ఉపసర్పంచ్ శంతను రెడ్డిపై కూడా సర్పంచ్ జగన్ పలు ఆరోపణలు చేశారు. గ్రామ అభివృద్ధి పనులకు కొందరితో కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పలుమార్లు కలిసి 24 గంటల విద్యుత్ సరఫరా కోసం రూ.25 లక్షల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేసినట్లు తెలిపారు.అయితే 24 గంటల విద్యుత్ వస్తే రైతుల బోర్లకు అవసరమైన విద్యుత్ సక్రమంగా అందదంటూ కొందరు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఉపసర్పంచ్‌పై ఆరోపణలు చేశారు.వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కూడా ఆరోపణలు ఉన్నాయని, అవసరమైతే ఆధారాలతో అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని,అలాగే ఓ తోట వద్ద రోడ్డు గేటు ఏర్పాటు విషయంలో ప్రశ్నించినప్పుడు యజమానిపై దౌర్జన్యం చేశారని జగన్ పేర్కొన్నారు.గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా నాయకులు పనిచేయాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జగన్ కోరారు.పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేస్తా తమ గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చి దాదాపు 30 సంవత్సరాలు పూర్తయిందని సర్పంచ్ జగన్ తెలిపారు. గతంలో ఎస్సీ సర్పంచ్ గా ఉన్న సమయంలో ఆయనకు పూర్తి అవగాహన లేకపోవడాన్ని కొందరు పెత్తందారులు తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు.ప్రస్తుతం కూడా అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని జగన్ స్పష్టం చేశారు.

# అప్రమత్తతే సైబర్ నేరాలకు తొలి రక్షణ




- సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
- చిన్నంబావి మండల కేంద్రంలో సురక్షా కా తిరంగ్ కార్యక్రమం
- చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ అవగాహన

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** తెలియని లింకులు క్లిక్ చేయొద్దు.. ఓటీపీ, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దు చిన్నంబావి మండల కేంద్రంలోని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ సూచించారు. చిన్నంబావి మండల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'సురక్షా కా తిరంగ్' సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసపూరిత పద్ధతులను అనుసరిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే వాటి బారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు.
"అప్రమత్తతే సైబర్ నేరాలకు తొలి రక్షణ"
"తెలియని వ్యక్తులు పంపే లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. అత్యాశకు గురిచేసే ఆఫర్లు, బహుమతులు, ఉద్యోగాల పేరుతో వచ్చే మోసపూరిత సందేశాలను నమ్మవద్దు." అని ఎస్ఐ రామన్ గౌడు ప్రజల ఉద్దేశించి సందర్భంగా మాట్లాడారు. ఎస్సై రామన్‌గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులు, పోలీసులు, వివిధ సంస్థల ప్రతినిధుల పేర్లతో ఫోన్ చేసి ప్రజలను నమ్మించి డబ్బులు దోచుకునే అవకాశం ఉందని తెలిపారు. ఓటీపీ చెప్పడం, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయడం, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని అధికంగా పంచుకోకుండా, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, వేగంగా ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల అప్రమత్తత కూడా కీలకమని ఎస్సై రామన్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా నియమాలను పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల పోలీస్ అధికారులు వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ అవగాహన దినోత్సవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ, సెప్టెంబర్ 24:జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ అవగాహన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా మాట్లాడుతూ, మహాత్మా గాంధీ శతజయంతిని పురస్కరించుకుని 1969లో జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్) ప్రారంభించబడిందని తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. "నాట్ మీ బట్ యూ" అనే ఎన్ఎస్ఎస్ నినాదానికి అనుగుణంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆయూబ్, కృష్ణవేణి, ముప్పి విజయ్, వెంకట్ రెడ్డి, రాజాబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నాగేశ్వర్, వేణు, చరణ్ తదితరులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతకాని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని పూజ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, సెప్టెంబర్ 25: వినాయక చవితి సందర్భంగా చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి పూజలు చేసి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లీశ్వరి, అంబటి శాంతయ్య, గుడిది పిచ్చయ్య, సురేష్ శెట్టి, గద్దం విజయ్, గండారపు రామారావు, వేర్పుల కోటేశ్వరరావు, వెన్నబోయిన సురేందర్, గంటల తిరుపతాచారి, చాపలమడుగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## మధిరలో ఘనంగా నున్న నవీన్,నిహారికల కుమారుడి ఉయ్యాల వేడుక



**మధిర సెప్టెంబర్ 25(సికె న్యూస్)ప్రతినిధి:** మధిర : మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లిందలపాడులో శుక్రవారం నున్న నవీన్,నిహారిక దంపతుల కుమారుడి ఉయ్యాల వేడుక వైభవంగా జరిగింది.ఇల్లందులపాడు గ్రామానికి చెందిన తెల్లస్వామి వాణి మనవడైన ఈ చిన్నారి వేడుకకు ఇరు కుటుంబాల బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమెతో పాటు కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు,దిరిశాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.

### మధిరలో మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేయటం, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, భట్టి విక్రమార్కు కు శుభాకాంక్షలు



**మధిర సెప్టెంబర్ 25(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర: ఖమ్మం జిల్లాలో న్యాయ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించే ది,శగా 8 అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు వాసంశెట్టి కోటేశ్వరరావు ,మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు మరియు న్యాయవాదులు పేర్కొన్నారు.ముఖ్యంగా మధిరలో కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేకంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయడం పట్ల మధిర న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజల తరఫున ఆయన హర్షం వ్యక్తం చేశారు.మధిర నియోజకవర్గ ప్రజల న్యాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, మధిరలో అదనపు న్యాయస్థానం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ అదనపు కోర్టు ఏర్పాటుతో మధిరలో పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెరగడంతో పాటు, ప్రజలకు న్యాయం మరింత త్వరగా అందే అవకాశం ఉంటుందని న్యాయవాదులు పేర్కొన్నారు.

## రిపోర్టర్ సత్యానందం కుటుంబానికి చింతకాని మండల ప్రెస్ క్లబ్ చేయూత

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని: బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన రిపోర్టర్ మందా సత్యానందం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జర్నలిస్టుగా సమాజానికి విశేష సేవలందిస్తూ, ప్రజా సమస్యలు, అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషించిన సత్యానందం మృతి పట్ల చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సత్యానందం కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లీశ్వరి, అంబటి శాంతయ్య, గుడిది పిచ్చయ్య, సురేష్ శెట్టి, గడ్డం విజయ్, గండారపు రామారావు, వేర్పుల కోటేశ్వరరావు, సెక్రెటరీ వెన్న బోయిన సురేందర్ , గంటల తిరుపతాచారి చాపలమడుగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బోనకల్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తేనె వెంకటేశ్వర్లు, షేక్ బడే సాహెబ్, దేగల యాలాద్రి గ్రామ సర్పంచ్ మంద కరుణ, ఏసుపోగు బాబు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య గ్రామ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది

## డిజిటల్ రీ--సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణ పేట జిల్లా సెప్టెంబర్ 25,(సి కే న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ రీ--సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం ఉట్కూర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం లి'భూ భారతి' పోర్టల్ ద్వారా సర్వే మ్యాప్‌తో పాటు ప్రత్యేక భూధార్ నంబర్ ఆధారంగా శాశ్వత భూ హక్కుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. మొదటి విడతలో వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలోని 45 సర్వే నంబర్ల పరిధిలో 646.39 ఎకరాల్లో రెవెన్యూ రీ--సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు వాస్తవంగా అనుభవిస్తున్న భూమి విస్తీర్ణం ఆధారంగా సమగ్రంగా సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా గ్రామం మొత్తం సరిహద్దులను (విలేజ్ బౌండరీ) గుర్తించి, అనంతరం లిలిగ్రామకంఠం సరిహద్దులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, ప్రభుత్వ భూముల్లో రైతుల వారీగా ఉన్న పొజిషన్, ఆ తర్వాత పట్టా భూముల్లో రైతుల వారీగా సర్వే నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. రీ--సర్వే ప్రక్రియ ప్రారంభానికి ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, అనంతరం గ్రామంలో లిలిటామ్‌టామ్ ద్వారా సమాచారం అందించి, నిర్ణీత ప్రకారం రీ--సర్వే ప్రక్రియను చేపడతామని తెలిపారు. రైతులు, ప్రజలు రీ--సర్వే ప్రక్రియకు సహకరించి తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ అశోక్ కుమార్, సర్వేయర్ జయ శంకర్, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గనికి 11,30 కోట్లు మంజూరు

- అభివృద్ధి పనులకు నిండుగా నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే
- వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.11.30 కోట్లు మంజూరు..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ నలుమూలలా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మొత్తం రూ.11.30 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మంజూరైన నిధుల ద్వారా ఫరూక్ నగర్ మండలం తో పాటు కొత్తూరు, నందిగామ, జిల్లేడు చౌదరిగుడా, కొందుర్గు, కేశంపేట మండలాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.హెచ్ఎండీఏ ద్వారా రూ. 10 కోట్లు మంజూరు కాగా దీనితో మొత్తం 97 అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్కో పనికి ఐదు నుంచి పది లక్షలు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా జడ్పీ జనరల్ ఫండ్ ద్వారా రూ. 30 లక్షలు మంజూరు అయ్యాయని, దీని ద్వారా ఆరు పనులను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఇక డిఎంఎఫ్టి ద్వారా ఒక కోటి రూపాయలు మంజూరు అయ్యాయని, నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ఉపయోగిస్తామని వెల్లడించారు. త్వరలోనే అంచనాలు పూర్తిచేసి ఈ పనులన్నీ కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పంచాయతీలకు సొంత భవనాలు సమకూర్చినట్లు తెలిపారు. అదేవిధంగా నందిగామ, జిల్లేడు చౌదరిగుడా మండలాలకు ఎమ్మార్వో కార్యాలయ భవనాలను కూడా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీలో నెలకొన్న అన్ని సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే వివరించారు..

# తిరుమలాపురం పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ.

**వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, సెప్టెంబర్ 25: చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి రించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, విద్యుత్ కనెక్షన్లు, గోడలు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా పాఠశాల గోడలు తడిసిన పరిస్థితిని గుర్తించారు. తడిసిన గోడలు, విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ లీకేజీ లేదా షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థుల భద్రతే ప్రధాన బాధ్యత అని పేర్కొన్న సర్పంచ్ వీరబాబు, వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యార్థులు తడిసిన గోడలు, విద్యుత్ స్విచ్‌బోర్డులు, వైర్లు తదితర ప్రాంతాలకు వెళ్లకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నీరు నిలిచే ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు.లి

అంగన్వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించిన సర్పంచ్ చిన్నారులకు తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, తరగతి గది భద్రత తదితర అంశాలను పరిశీలించారు. వర్షాల కారణంగా అంగన్వాడీ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.



పాఠశాలలో విద్యుత్, భవనం, మరుగుదొడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ వీరబాబు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ముందస్తు ప్రమాదం జరగకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వర్షాకాలంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో భక్తి శ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం కార్యక్రమం

**సనాతన ధర్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో**

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :**చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. భక్తుల జయజయధ్వానాలు, వినాయక నామస్మరణలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది."భక్తి.. శ్రద్ధ.. ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు" సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా కమిటీ సభ్యులు, యువత సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, చివరగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా సాగాయని కమిటీ సభ్యులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమంలో సనాతన ధర్మ యూత్ కమిటీ సభ్యులు మద్దూరి నాగరాజు కుటుంబ సభ్యులు, మదుగం కురుమయ్య కుటుంబ సభ్యులు, తోట బాలకృష్ణ కుటుంబ సభ్యులు, మేకల శివుడు కుటుంబ సభ్యులు, మద్దూరి ప్రవీణ్ కుటుంబ సభ్యులు, మేకల సతీష్ యాదవ్ కుటుంబ సభ్యులు, గొందిపర్ల మూర్తి బాలకృష్ణ బాలపీరు కుటుంబ సభ్యులు, మద్దూరి సత్తయ్య కుటుంబ సభ్యులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

## బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జనం

- మత సామరస్యాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు
- సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్
- కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ సెప్టెంబర్ 25 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మత సామరస్యాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్,కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ బాసు నాయక్,సిఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హిందూ, ముస్లింలు,క్రిస్టియన్లు ఎలాంటి గొడవలకు తావు లేకుండా శాంతియుతంగా తమ తమ పండుగలను నిర్వహించుకోవాలని వారు హితవు పలికారు.ఈ సందర్భంగా కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ..అలాగే సైబర్ నేరాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ పోస్టర్ ను సిఐ నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు

మని,చరణ్,సలీం,ఖలీం,అహ్మద్,జహీర్,శ్రీహరి,జ ావీద్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల్లో ఉత్సాహం నింపేలా ఆటలు, సరదా కార్యక్రమాలు డి డబ్ల్యు ఓ ఎల్ .రాజేందర్ గౌడ్



**వృద్ధుల ఆరోగ్యం, హక్కులు, సంక్షేమంపై అవగాహన కల్పించిన అధికారులు**

**నారాయణ పేట జిల్లా సెప్టెంబర్ 25,(సి కే న్యూస్):**నారాయణపేట, అక్షిత ప్రతినిధి: ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 25న నారాయణపేటలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో రెండవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు వినోదంతో కూడిన వివిధ ఆటలు, సరదా కార్యక్రమాలను నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని, ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజూ యోగా, తగిన శారీరక వ్యాయామం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. వృద్ధుల వయస్సు, ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య సంరక్షణతో పాటు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**వృద్ధుల హక్కులు, రక్షణపై అవగాహన**

తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం--2007 ద్వారా వృద్ధులకు కల్పించిన హక్కులు, రక్షణ, సంక్షేమ చర్యలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. వృద్ధులను గౌరవంగా చూసుకోవడం, వారి అవసరాలను గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు.

వృద్ధులలో ఆత్మవిశ్వాసం, ఆనందాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వృద్ధుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎల్.బ రాజేందర్ గౌడ్, క్షేత్రస్థాయి అధికారి సాయి, డి.హెచ్.ఈ.డబ్ల్యూ కోఆర్డినేటర్ నరసింహులు, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల, ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ రూప, వయోవృద్ధుల ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ టి యు స్ గ్రామ నాయకులు బందం కిషోర్ మృతి.

**నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం మత్కేపల్లి గ్రామానికి చెందిన బంధం కిషోర్ (52) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించాడు.విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మత్కేపల్లి చేరుకుని కిషోర్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం చేసే పోరాటంలో కిషోర్ ముందుండేవాడని సామజిక దృక్పదం కలిగిన వ్యక్తి ఆయనకు నివాళులర్పించిన వారిలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గీతపనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బందం నాగేశ్వరరావు సిపిఐ నాయకులు బండి పుల్లారావు నర్సిరెడ్డి దేవేందర్ రామ్మూర్తి కాంగ్రెస్ పార్టీ సొసైటీ డైరెక్టర్ రామారావు తదితరులు ఉన్నారులి



# గిరిజన విద్యార్థికి కలెక్టర్ ఆర్థిక చేయూత



సికె..న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్:ఆర్థిక ఇబ్బందులు ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.సిరికొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి సీడం అర్జున్ ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) ఫిజిక్స్‌లో సీటు సాధించిన సందర్భంగా కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్‌లో రూ.50 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి విద్యాసంస్థలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్‌కు విద్యార్థి అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏవో వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలి



- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- తిమ్మాపూర్ లో శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో శివాజీ యూత్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్ చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ మాజీ ఎంపిటిసి నరసింహ గౌడ్,నాయకులు రణధీర్ గౌడ్,శివ చారి,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలాపురంలో ఉచిత వైద్య శిబిరం.

- వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: వైద్యులు.
- ఇంటింటా పరిశుభ్రత.. దోమల నివారణపై అవగాహన.

..సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని మండలం తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డాక్టర్ సుప్రియ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 160 మంది గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి వైద్యుల సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి టాబ్లెట్లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

మహిళలు, పిల్లల ఆరోగ్యంపై అవగాహన.

యుక్తవయసు బాలికలు, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. చిన్నపిల్లలకు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా తల్లిదండ్రులు వారితో సమయం గడపాలని, ఆటలు, పుస్తకాలు, మంచి విషయాల ద్వారా పిల్లల జ్ఞానం, ఆలోచనా శక్తిని పెంపొందించాలని సూచించారు.

**వర్షాకాల వ్యాధులపై అప్రమత్తత.**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జలుబు, వాంతులు, విరేచనాలు తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సొంతంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.



**నిల్వ నీటిపై పరిశీలన**

వైద్య శిబిరం అనంతరం వైద్య సిబ్బంది, గ్రామ సిబ్బంది కలిసి గ్రామంలోని ఇళ్ల పరిసరాలను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని గుర్తించి, దోమల వృద్ధికి అవకాశం లేకుండా వెంటనే నీటిని తొలగించాలని సూచించారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాలు, పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. దోమల నివారణకు డ్రైనేజీ కాలువల్లో పీమోపాస్ వేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్యం, దోమల నివారణ, ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎంలు రాజ్యం, రేణుక, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం, చాపలమడుగు దీపిక, గ్రామ పెద్దలు గోగుల నరసింహారావు, పగడాల కోటయ్య, స్వర్ణకంటి రాములు, మడిపల్లి సైదులు, గోగుల పెంటయ్య, గోగుల సంతోషి, నాయుడు వీరభద్రం, మారీదు వెంకటేశ్వర్లు, బండి లక్ష్మి, చాపలమడుగు జోగయ్య, గోదా యల్లమ్మ, బండి ఉద్దండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోమట్లగూడెంలో ఘనంగా సిద్ధి వినాయక అన్నదానం.

- ముఖ్య అతిథులుగా ఎస్సై జి నరేష్.
- ఏఎస్ఐ లక్ష్మణ చౌదరి
- సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో సిద్ధి వినాయక స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని ఎస్ఐ జి. నరేష్, ఏఎస్ఐ లక్ష్మణ్ చౌదరి, గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ పండుగలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ పరిశుద్ధరావు మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, యువతతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.



# ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరియాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాలు నిర్వహించాలి
- షాద్‌నగర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లో నేడు వినాయక నిమజ్జన కార్యక్రమాలు



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సిటీ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25:వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆధ్యాత్మిక వైభవం వెల్లి విరియాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, చెరువులు, కుంటల్లో నీటి లోతు తెలియకుండా దిగవద్దని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా నీటి వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా చూసుకోవాలని తెలిపారు.

మద్యం సేవించి నిమజ్జన వేడుకల్లో పాల్గొనడం, అల్లర్లు సృష్టించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని శంకర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు గురవుతారని హెచ్చరించారు.

షాద్‌నగర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పరం సహకరించుకోవాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. గణనాథుడి నిమజ్జనాన్ని భక్తి భావంతో, ఆధ్యాత్మిక చింతనతో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు

# పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాటలను ఖండించిన.. ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి..!

- గ్యాస్ పైప్‌లైన్ వివాదం.. సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య మాటల యుద్ధం..!
- ఆధారాలుంటే బయటపెట్టండి.. ఆరోపణలు నిరూపించండి: ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25:రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గ్యాస్ పైప్‌లైన్ వ్యవహారం సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య వివాదానికి దారితీసింది.సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తనపై చేసిన ఆరోపణలను ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవాలు ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని శంతన్ రెడ్డి సర్పంచ్‌కు సవాల్ చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండా అనవసర ఆరోపణలు చేస్తూ గ్రామంలో తనను చెడ్డవాడిగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తనపై చేసిన ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఉంటే తీసుకురావాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. గ్రామ ప్రజలను మరియు వార్డు మెంబర్లను అడిగినా తన గురించి,తాను ఎలా ఉంటానో వారు చెబుతారని శంతన్ రెడ్డి పేర్కొన్నారు.గ్యాస్ పైప్‌లైన్ వ్యవహారంలో తనపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రజల ముందు వెల్లడించాలని, లేకపోతే వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకోవాలని ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరత గతిన పనులను పూర్తి చేయాలి



నారాయణ పేట జిల్లా సెప్టెంబర్ 25,(సి కే న్యూస్):ఐ డి ఓ సి సముదాయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న ఐ డి ఓ సి భవనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్, మినిస్టర్ ఛాంబర్ మరియు మీటింగ్ హాల్ లను పరిశీలించారు. అలాగే మీటింగ్ హాల్ లో ప్రొజెక్టర్ ఏర్పాటు పై అధికారులకు తగిన సూచనలు చేశారు. కలెక్టర్ కన్ఫరెన్స్ హాల్ లో వీడియో కాన్ఫరెన్స్ కు సంబందించిన టీవీ ఏర్పాటు కు సంబందించిన వాటిని కలెక్టర్ కి వివరించారు.

భవనం బయట హార్టికల్చర్ గ్రీనరీ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ . అండ్.బి. ఈ.ఈ.వెంకటరమణ , డి.ఈ.రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నారపోగు నాగేంద్రబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కందిగండ్ల విజయ మాదిగ ఆధ్వర్యంలో చింతకాని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.. నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గా గాంధీనగర్ కాలని చెందిన నారపోగు నాగేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఇంచార్జ్ జిల్లా ఇన్చార్జి కందిగండ్ల విజయ్ మాదిగ తెలిపారు.. కమిటీ సభ్యులుగా నాగుల్ మీరా , జొన్నలగడ్డ పుల్లారావు, జిల్లా కమిటీ కు చిర్ర ఉపేందర్ , గుండ్ల రాంబాబు, చాట్ల రాజేష్ కుక్కల దిలీప్, వేర్పుల హరిక్రిష్ణ 5గురును జిల్లా కమిటీ తీసుకున్నారు

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్దకల్ మండలం పరిధిలోని నీలిపల్లి గ్రామానికి చెందిన ఎ . సుభాకర్ o/శీ వెంకటన్న ఎంబిబిఎస్ లో సీటు సాధించిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం, ఇచ్చి ఘనంగా సత్కరించారు. హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ..

వైద్యరంగంలో మెరుగైన శిక్షణ పొంది గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని భవిష్యత్తులో మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి, గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

వీరిని ఆదర్శంగా తీసుకొని గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలంలో మరి కొంతమంది విద్యార్థులు వైద్యరంగంతో పాటు వివిధ రంగాలలో కూడా రాణించాలి ప్రతి ఒక్కరు మంచిగా చదువుకున్నప్పుడే మీరు నిర్ణయించుకున్న భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని లక్ష్యం నెరవేరుతుందని ఆకాంక్షించారు.

ఆల్ ది బెస్ట్ ఫర్ బ్రైట్ ఫీచర్ అని తెలిపారు

ఈ కార్యక్రమంలో నాయకులు గద్వాల తిమ్మప్ప, ఎలీషా, యువ నాయకులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రవీణ్ ఆనంద్ రావు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డూను కైవసం చేసుకున్న ముస్లిం యువకుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీలో శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర 11 రోజులు పూజలు అందుకున్న వినాయక స్వామి ప్రసాదం లడ్డు ను రాఘవేంద్ర కాలనీకి చెందిన ముస్లిం యువకుడు మహమ్మద్ షఫి లడ్డూ వేలం పాటలో పాల్గొని 39900 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకోవడం జరిగింది అదేవిధంగా వినాయక స్వామి దగ్గర ప్రతిష్టించిన కలశంను తెలుగు కృష్ణ కుమారుడు కిషోర్ 7777 రూపాయలకు వేలం పాట లో పాల్గొని కైవసం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీరామలింగేశ్వర కాంళ్లే గారు మాట్లాడుతూ రాఘవేంద్ర కాలనీలో శివసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గజానన మహోత్సవాలలో కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం భాయి భాయ్ అన్న పదానికి నిదర్శనంగా అందరూ కలిసి మెలిసి స్వామివారి ఉత్సవాలు నిర్వహించడం చాలా శుభ సందర్భం ఈ సందర్భంగా లడ్డు వేలం పాటలో స్వామివారి ప్రసాదం లడ్డూను ముస్లిం యువకుడైన మహమ్మద్ షఫీ కైవసం చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని ఇదే విధంగా కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉంటూ ముందుకు సాగాలని తెలియజేశారు అనంతరం వినాయక నవరాత్రులలో నిర్వహించిన మహిళలకు పిల్లలకు ఆట పోటీలలో గెలుపొందిన విన్నర్లకు బ బహుమతులు అందజేశారు

# అరూరు యూత్ కమిటీల వినాయక శోభాయాత్రలో వాకిటి అనంతరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 25.**వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ఫ్రెండ్స్ స్టార్ యూత్, కింగ్స్ యూత్, జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా నిమజ్జన శోభాయాత్ర నిర్వహిస్తున్న యూత్ కమిటీ సభ్యులకు ?10,000 విరాళాన్ని వాకిటి అనంతరెడ్డి అందజేశారు.

అనంతరం వినాయక శోభాయాత్రలో పాల్గొని యూత్ కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందిస్తాం..



- **జూరాల ప్రాజెక్ట్ ఆయకట్టుకు వారాబందీ పద్ధతి ద్వారా సాగునీరు అందిస్తాం.**
- **రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే..**
- **జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వం కృషి చేస్తామని**
- **మంత్రివర్యులు , ఎంపీ , ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**జూరాల ప్రాజెక్టు ఆయకట్టు ద్వారా రైతులకు వారాబందీ విధానంలో సాగునీటిని అందిస్తామని రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చూస్తామని తెలిపారు.

ఈరోజు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర లిమంత్రివర్యులు , జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యేలు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్పీలు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదల, నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు, పంటలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుత నీటి పరిస్థితిపై అధికారుల నుంచి వివరాలు తీసుకుని, రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ ..

రైతులపై నిజమైన ప్రేమ ప్రజా ప్రభుత్వానికే ఉందన్నారు. రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉందని, ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కృష్ణా నదిలో నీటి లభ్యత, జూరాల ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారాబందీ పద్ధతిలో సాగునీటిని అందిస్తామని తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై తగిన శ్రద్ధ చూపలేదని మంత్రి విమర్శించారు. ఎన్నికల ముందు నార్లాపూర్ వద్ద ఒక్క పంపును ఆన్ చేసి ప్రాజెక్టు పూర్తయినట్లు ప్రచారం చేశారని ఆరోపించారు. పాలమూరు రైతుల ప్రయోజనాల కోసం గతంలో వరద నీటిని వినియోగించడంపై, కృష్ణా--భీమా నదులపై అవసరమైన బ్యారేజీల నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రైతుల పంటలు కాపాడటం మా అందరి బాధ్యత, కాబట్టి రైతులెవరూ అధైర్యపడొద్దు. ఎవరూ ఆందోళన చెందొద్దు, మీకు అండగా మేమున్నాం, పంటలు చేతికి వచ్చే వరకు పంటలకు సాగునీరు ఇచ్చేందుకు శాయశక్తుల పనిచేస్తాం.

రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి జూరాలకు నీళ్లు తీసుకువచ్చాం అని తెలపారు. కర్ణాటకలో కూడా నీటి విషయంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి జూరాలకు నీళ్లు విడుదల చేసినందుకు మరోసారి కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు.

ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొట్టి, వారి పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు, రైతులు ఎవ్వరూ వారి మాటలు నమ్మి వారి ఉచ్చులో పడవద్దు.

కర్ణాటక రాష్ట్ర సీఎం కి నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు కి ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు....

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం...




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 సందర్భంగా నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు.జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారుల పర్యవేక్షణలో, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్, ఐఏఎస్ ఆదేశాల మేరకు, మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సాధికారిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీ సునంద మేడం సూచనలతో జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి సహకారంతో ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లోని వయోవృద్ధులు, సీనియర్ సిటిజన్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా కంటి పరీక్షలు, ఎముకల సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వయోవృద్ధులకు వైద్య పరీక్షలు సక్రమంగా జరిగేలా డే కేర్ సెంటర్ నిర్వాహకులు మహేష్ నాయుడు వైద్య సిబ్బందికి సహకరించారు. వయోవృద్ధుల ఆరోగ్య వివరాలను వైద్యులకు తెలియజేస్తూ, పరీక్షలు మరియు మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న పెద్దేముల్ సొసైటీ సర్వసభ్య సమావేశం



**వార్షిక లెక్కలు, ఆస్తులు--అప్పులు, బడ్జెట్‌పై చర్చ**

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25:**పెద్దేముల్ మండల రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు సొసైటీ సీఈఓ జి.మురళీధర్ తెలిపారు.పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన సంఘ కార్యాలయ ఆవరణలో ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు సంఘానికి సంబంధించిన వార్షిక జమా--ఖర్చుల పట్టికను పరిశీలించి ఆమోదించడంతో పాటు, 2025--26 సంవత్సరానికి సంబంధించిన ఆస్తులు--అప్పుల పట్టికను పరిశీలించి ఆమోదించనున్నారు. అలాగే 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను నిర్ణయించనున్నారు.అదేవిధంగా 2025--26 సంవత్సరపు ఆడిట్ నివేదికను పరిశీలించి ఆమోదించడం, సంఘానికి రావాల్సిన పాత బకాయిల వసూలుపై చర్చించడం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు రానున్నాయి. అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలను కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సీఈఓ తెలిపారు.సంఘ సభ్యులందరూ సకాలంలో సమావేశానికి హాజరై, సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఈఓ జి. మురళీధర్ కోరారు.